క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న పంచాయతీ ఉద్యోగులు

తాండూరు రూరల్: సీఎం చిత్రపటానికి పంచాయతీ కార్మికుల జేఏసీ కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లిస్తామని సీఎం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు రాజు, గోవింద్, నర్సిములు, ముజాహీద్, నర్సిములు, కృష్ణ, బసప్ప, రామకృష్ణ, ప్రేమ్ సింగ్, ఆనంద్, చంద్రప్ప, నర్సిములు, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



బారికేడ్లు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

తాండూరు రూరల్: స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని పట్టణ పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ నర్సిములు గౌడ్ పేర్కొన్నారు. యాక్సెస్ ఇండియా, క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాండూరు, వికారాబాద్ పోలీసులకు 10 బారికేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సతీశ్‌బాబు, బ్రాంచ్ మేనేజర్ వికిన్‌కుమార్ ప్రతినిధులు శివకుమార్, మహేశ్, అనిత పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి



దేవనోనిగూడలో బోరు వేయించిన నారాయణ, తదితరులు

పూడూరు: ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్న నారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవనోనిగూడలో స్వంత ఖర్చులతో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తాగునీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరిపడ రావడం లేదని, తాగునీటికి గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని బోరు వేయించానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, భాస్కర్, పెద్ద నారాయణ, వెంకటయ్య, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్



విజేతలతో వెంకట్ తదితరులు

మోమిన్‌పేట: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం పెంపొందుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ పేర్కొన్నారు. ఆదివారం మోమిన్‌పేటలో దక్కన్ గ్రూపు నిర్వహించిన వన్ డే క్రికెట్ మ్యాచ్‌లో విజేతలకు మొదటి, రెండో బహుమతులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్కన్ గ్రూప్ చైర్మన్ ఫైజలి, ఖాలేద్, నాయకులు బాగ్దాద్, షకిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గిరిప్రదక్షిణ

కుల్కచర్ల: బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో సోమవారం గిరిప్రదక్షిణ నిర్వహించనున్నారని ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, హిందూ ఉత్సవ కమిటీ నాయకుడు నర్సింహా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు.

సంక్రాంతి.. సందడి

- మొదలైన పతంగుల కోలాహలం
- గాలిపటాలతో చిన్నా, పెద్ద కేరింతలు
- పండగ పూట ఇళ్లలో పిండి వంటలు



తాండూరు: పతంగులు కొనుగోలు చేస్తున్న యువకులు



అనంతగిరి: రకరకాల పతంగులు, మాంజా

తాండూరు: విద్యాసంస్థలకు సెలవులు వచ్చేశాయి. మరోవైపు సంక్రాంతి సందడి మొదలైంది. ఎక్కడెక్కడో చదువుకుంటున్న విద్యార్థులు, వ్యాపారులు ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్కెట్‌లో ప్రత్యేకంగా తయారు చేసిన పతంగులు కనువిందు చేస్తున్నాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా గాలి పటాలను ఎగురువేసే క్షణాలు రానే వచ్చింది. మరోవైపు ఇళ్లల్లో సంక్రాంతి పండుగ కోసం మహిళలు పిండి వంటలను సిద్ధం చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో సంక్రాంతి సందడి జోరందుకుంది. చిన్నారులు, యువకులు మార్కెట్‌లోకి వచ్చిన రంగురంగుల పతంగులను కొనుగోలు చేస్తున్నారు. పతంగులను ఎగర వేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కుటుంబీకులు ఈ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారు. వారం రోజుల పాటు మహిళలు ఇళ్ల వాకిళ్లను శుభ్రం చేసి రంగు రంగుల ముగ్గులు వేస్తారు. ముగ్గుల్లో నవ ధాన్యాలను ఉంచి, జొన్న కంకులు, చెరుకు గడెలు, నేరెడుపండ్లు పెట్టి పూజలు చేస్తారు.

తాండూరులోఅమ్మకానికి గేవర్ సిద్ధం

తాండూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో హన్మప్ప హోటల్‌లో సంక్రాంతి పండగ కోసం ప్రత్యేకంగా తయారు చేసే గేవర్ (స్వీట్లను) సిద్ధం చేశారు. దశాబ్దాల కాలంగా వాటిని పండగ సందర్భంగా తయారు చేస్తున్నారు. ఇక్కడ గేవర్‌ను కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున పోటీ పడతారు. కిలో ధర సుమారు రూ.400 పలుకుతోంది.

అనంతగిరిలో..

సంక్రాంతి పురస్కరించుకుని వికారాబాద్‌లో పతంగుల దుకాణాలు వెలిశాయి. పట్టణంలో ప్రధాన రోడ్డులోని మార్కెట్ సమీపంలో ఈ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం రకరకాల పతంగులు, మాంజాలు మార్కెట్‌లోకి వచ్చాయి. రూ.2 నుంచి రూ.100 వరకు పతంగులు అమ్మకానికి ఉంచారు. మాంజాలు రూ.10నుంచి రూ.150 వరకు అందుబాటు ఉన్నాయని దుకాణదారులు చెబుతున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి

పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

యాలాల: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అన్నసాగర్ గ్రామంలో రూ.8 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మండల అధ్యక్షుడు నర్సిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈజీఎస్ నిధులతో గతంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేశామన్నారు. ఈ ఏడాది సైతం అన్ని గ్రామాలకు ఈజీఎస్ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, త్వరలో మిగితా గ్రామాల్లో సైతం పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణరెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట బస్ చార్జీల మోత



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



పెంచిన టికెట్ ధర

దుద్యాల్: హిందూ పండుగలకు బస్ చార్జీలు పెంచడం విడ్డూరంగా ఉందని మండల బీజేపీ బీసీ మోర్చా నాయకులు శ్రీకాంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా హిందువులే అధికంగా ప్రయాణాలు చేస్తుంటారన్నారు. హైదరాబాద్ నుంచి పరిగికి గతంలో టికెట్ ధర రూ.110 ఉండగా, ప్రస్తుతం రూ.170కి పెంచారు. టికెట్‌రేట్లు పెంచడంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హిందు పండగలకు మాత్రమే ప్రభుత్వం బస్ చార్జీలు పెంచడం బాధాకరమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నాన్ అగ్రికల్చరల్ లిస్టు పంపించండి

రెవెన్యూ అధికారులకు ఉన్నతాధికారుల ఆదేశం

తాండూరు రూరల్: ప్రభుత్వం రైతు భరోసకు సంబంధించి కసరత్తు ప్రారంభించింది. దీంతో ఉన్నతాధికారులు ఆదివారం రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో నాన్ అగ్రికల్చరల్‌కు సంబంధించిన భూముల జాబితా సిద్ధం చేయాలన్నారు. నాన్ అగ్రికల్చరల్‌కు సంబంధించిన సర్వేనంబర్లు, రైతుల వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోస కింద ఎకరానికి రూ.12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. నాన్ అగ్రికల్చరల్‌కు సంబంధించి ప్లాట్లు, ఫాంహౌస్‌లు, మైనింగ్ భూములకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోస ఇవ్వొద్దని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

బీజేపీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మాధవరెడ్డి

అనంతగిరి: వికారాబాద్‌లో బీజేపీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి పట్టణంలోని మహావీర్ సమీపంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. శివరాజు, నవీన్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, డాక్టర్ రాజశేఖర్, విజయభాస్కర్, రాజు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా రాజునాయక్



రాజునాయక్



ఆంజనేయులు

ధారూరు: బీజేపీ మండల అధ్యక్షుడిగా దోర్నాల్ తండాకు చెందిన డి.రాజునాయక్ నియమితులయ్యారు. ముందుగా మండల బీజేపీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి వారి అభిష్టం మేరకు అధిష్ఠానం రాజునాయక్‌ను మండల అధ్యక్షుడిగా ప్రకటించింది. టీడీపీ, బీఆర్‌ఎస్‌లో మండల అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అతని అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అనంతరం రాజునాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎన్నికల అధికారి శేఖర్, దిశ కమిటీ సభ్యుడు వడ్లనందు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పరిగిలో..

పరిగి: బీజేపీ మండల అధ్యక్షుడిగా దోరమోని ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి పేరాల శేఖర్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి కేంద్ర పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

పరిగి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని రంగంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు కలుగుతుందన్నారు. అనారోగ్యానికి గురైన వారికి సీఎం సహాయనిధి వరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరారెడ్డి, శేఖరెడ్డి, రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రయ్య, నర్సింహులు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జిజాబాయి జయంతి



జిజాబాయి జయంతి వేడుకలో గట్యానాయక్ తదితరులు

పరిగి: శూద్ర, అతిశూద్రులకు ఆయుధ నిరాకరణ ఉన్న రోజుల్లో కత్తి చేత పట్టించి, బ్రాహ్మణ ధర్మమైన మనుస్మృతిని ఎదిరించి తన కుమారుడిని చక్రవర్తి చేసిన గొప్ప తల్లి జిజాబాయి అని బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మాతృమూర్తి జిజాబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గులాంగిరి నుంచి విముక్తిని అందించిన సామాజిక, రాజకీయ గురువు రాజమాత జిజాబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, హరినాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. రంగవల్లులు



అనంతగిరి: నగదు బహుమతి అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల



కొడంగల్: ముగ్గులు పరిశీలిస్తున్న విశ్రాంత డ్రాయింగ్ మాస్టార్ బస్‌లింగయ్య

- ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

అనంతగిరి: వికారాబాద్ ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య భవన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులరమేశ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాలె లక్ష్మణ్ గుప్తా, జనరల్ సెక్రెటరీ యాస్కి సునీల్, మహిళ విభాగం అధ్యక్షురాలు మ్యాడం లక్ష్మి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శియాస్కి సువర్ణ, సహాయ కార్యదర్శి కుంచం శ్రీదేవి, కోశాధికారి పోకల మమత, న్యాయనిర్ణేతలు జయశ్రీ, కౌన్సిలర్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్: పట్టణంలోని పద్మావతీ సమేత శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. శ్రీవారి ఆలయ ప్రాంగణం రంగవల్లులతో కళకళలాడింది. రంగవల్లులు రమణీయంగా మెరిశాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవాసవి రెడిమిక్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విశ్రాంత డ్రాయింగ్ మాస్టార్ బస్‌లింగయ్య, చంద్రప్ప వెంకట్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం విజేతలకు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటుకం శివకుమార్ సవిత దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమ రమేశ్ కుమార్, శ్రీనివాస్, రాకేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ శ్రీనివాసాచార్యులు, ఆలయ ధర్మకర్త నందారం శ్రీనివాస్, మురహరి వశిష్ట, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తాండూరు టౌన్: ఉపాధ్యాయులతో విద్యార్థులు



తాండూరు రూరల్‌లో..

తాండూరు టౌన్: తాండూరు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో 20 ఏళ్ల క్రితం పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకున్నారు.

తాండూరు రూరల్: కరన్‌కోట్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ 2008–2009 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.

ధారూరు: ధారూరు మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్‌లో బాలుర ఉన్నత పాఠశాల 1998–99బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు మాణిక్యప్రభు, సతీష్ చంద్ర, రాజమౌళి, బస్వరాజ్, ఏసుదాస్, ఆంజనేయులు, నర్సింహులు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

దుద్యాల్: మండల పరిధిలోని హకీంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–05 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఆంజనేయులు, వీరేశం, విజయకుమార్, సంపత్, రాజ్యలక్ష్మి, లావణ్య, కాశన్న, దత్తు రావు, విద్యాసాగర్, రాజవర్ధన్, రత్నం, చంద్రకళ హాజరయ్యారు.

కుల్కచర్ల: ముజాహిద్‌పూర్ జెడ్పీపాఠశాల, పుట్టపహడ్ గ్రామంలోని జెడ్పీ పాఠశాల 2003–04 బ్యాచ్ పదోతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించి నాటి గురువులను ఘనంగా సన్మానించారు. పుట్టపహడ్‌లో మురళీకృష్ణ, ఉమాశంకర్, ముజాహిద్‌పూర్‌లో శంకర్ నాయక్, మల్లేశ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

దోమ: బొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2004 –2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడారు.

స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం



బొంరాస్‌పేట: పండ్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవీంద్రయాదవ్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్



తాండూరు రూరల్: బిజ్వార్‌లో నివాళులర్పిస్తున్న గ్రామ యువకులు

స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో, గ్రామాల్లో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. స్వామి వివేకానంద చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.



తాండూరు టౌన్: నాటక ప్రదర్శనలో విద్యార్థులు



అనంతగిరి: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు



కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో..



దౌల్తాబాద్: బాలంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



దుద్యాల్: హకీంపేట్‌లో నివాళులర్పిస్తున్న యువకులు, గ్రామస్తులు



కొడంగల్ రూరల్: చిట్లపల్లిలో జయంతి వేడుకలు



ధారూరు: నాగసమందర్‌లో కబడ్డీ విజేతలకు నగదు, ట్రోఫీ అందజేస్తున్న సీఐ రఘురాం